సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, అక్టోబర్5: పేదలకు నాణ్యమైన భోజనాన్ని రూ. 10 లకు అందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ ముందుకు రావడం ఆదర్శనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూ. 10లకు భోజనం దిత్వీయ వార్షికోత్సవంలో భాగంగా ఆయన పేదలకు భోజనాన్ని అందించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వం, క్రాంతికుమార్, బుచ్చయ్య, వెంకటయ్య, ఆశంబాబు, విజయ్ కుమార్‌రెడ్డి, చెన్నయ్య, రాజేశ్, సురేశ్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్, నరేందర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 5: మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2లో తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కళాకారులకు ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా నిర్మాణ బాధ్యులు ముత్యాల యాదిరెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కళాకారులకు శిక్షణ తరగతులు ఇప్పించి కళలను ప్రోత్సహించాలన్నారు. ప్రజాపోరాటాల్లో మహిళలపై జరిగే అన్యాయాలు, రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరలు, ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు పాటల ద్వారా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాము, శేఖర్, నిరంజన్, హరిసింగ్‌నాయక్, మానస, మహేందర్ పాల్గొన్నారు.

వాహనాల వేలం

ఆమనగల్లు, అక్టోబర్ 5: ఆమనగల్లు, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను శనివారం రంగారెడ్డి డివిజన్ డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఉజ్వలరెడ్డి ఆధ్వర్యంలో వేలం వేశారు. అదే విధంగా వివిధ కేసుల్లో పట్టుబడిన నాటుసారా, మద్యం బాటిళ్లను ఆమనగల్లు స్టేషన్ పరిధిలో ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్, ఎస్సైలు కృష్ణప్రసాద్, అరుణ్ కుమార్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

మొయినాబాద్, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని మెథడిస్ట్ జిల్లా యూత్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కొనసాగిన క్రీడలు ముగిసాయి. క్రికెట్, వాలీబాల్, కబడీ, పోటీలతో పాటు ఇండోర్ గేమ్స్ సైతం నిర్వహించారు. మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా చర్చి ఆధ్వర్యంలో ఉన్న 29 చర్చిలకు సంబంధించిన యువకులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి పామన భీం భరత్, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, రాజు, భీంరాజ్, శ్రీధర్, ప్రవీణ్, పరమేశ్, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

4.20 తులాల బంగారం, రూ.40 వేల నగదు

కాలిబూడిదయిన సామగ్రి

మంటలార్పిన ఫైర్ ఇంజిన్ సిబ్బంది

మొయినాబాద్, అక్టోబర్ 5: ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లిన ఇంట్లో నుంచి పొగలు, మంటలు రావడంతో చుట్టు పక్కల వారు గమనించి ఇంటి వాళ్లకు సమాచారం అందించారు. అప్పటికే విద్యుదాఘాతంతో పూర్తిగా ఇల్లు దగ్ధమైన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కావలి యాదయ్య తన ఇంట్లో మల్లయ్యతో పాటు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కోడలు, ఇద్దరు చిన్న పిల్లలు ఉంటారు. యాదయ్య మేస్త్రీ కావడంతో ఆయన పనికి వెళ్లగా, ఇద్దరు కుమారులు హౌస్ కీపింగ్ పనుల కోసం, భార్య కూలి పనులకు, బిడ్డ సైతం పనుల కోసం వెళ్లింది. ఉదయం వేళలో విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైంది. దీంతో సామగ్రి, రూ.40 వేలు, 4.20 తులాల బంగారం కాలిబూడిదయ్యాయి. ఫైర్‌సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రెవెన్యూ అధికారులు పంచనామా చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ చెప్పారు.

పండుగ సాయన్న ఆశయ సాధనకు కృషి

ఎమ్మెల్యే కాలె యాదయ్య,

మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి మధు

పండుగ సాయన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 5: పండుగ సాయన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి మధు, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీమ్ భరత్ పేర్కొన్నారు. పండుగల సాయన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు ఆధ్వర్యంలో పండుగల సాయన్న విగ్రహానికి తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీమ్ భరత్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి మధుతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సాయన్న అని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వసంతం, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్, సినీ ఆర్టిస్ట్ బిత్తిరి సత్తి, ముదిరాజ్ సంఘం చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, వెంకటేశ్, గణేశ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాంప్రసాద్, బాబు, ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, సాంస్కృతిక కార్యదర్శి మల్లేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులు శివరాజ్, మహేందర్, రమేశ్, శ్రీనివాస్, ప్రభు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రైతు ధర్నాకు తరలివెళ్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

హామీలు అమలు చేయాలి

రైతుధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, అక్టోబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతుధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శనివారం రంగారెడ్డిజిల్లాలోని కందుకూర్‌లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, యువ నాయకుడు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. షాబాద్ మండలం నుంచి మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రైతు ధర్నాకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతా వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాంరెడ్డి, రమేశ్‌యాదవ్, దర్శన్, మల్లేశ్, దయాకర్ చారి పాల్గొన్నారు.

నవదుర్గా .. నమోస్తుతే..

షాద్‌నగర్‌లోని దేవాలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌లోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలో అన్నపూర్ణదేవి అవతారంలో..

ఆమనగల్లు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

దేవీ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వివిధ ఆలయాల్లో శనివారం అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, హోమం, నివేదన, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ప్రజాప్రతినిధులు, దీక్ష ధరించిన వారు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట భవానీమాత ఆలయంలో గాయత్రిదేవిగా..

నందిగామ మండల కేంద్రంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

యాచారం మండలంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణంలో పాల్గొన్న మాతృమండలి సభ్యులు

యాచారంలో..

అపూర్వం.. ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 5 : 2010-11 సంవత్సరంలో శంకర్‌పల్లి మండల పరిధి పర్వేద గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమ గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక

ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు , విద్యార్థినులు

మంచాల, అక్టోబర్ 5: మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం మధ్యాహ్నం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అనంతరం కళాశాల ఎదుట ఆట పాటలతో విద్యార్థులు నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ మాన్య, అధ్యాపకులు మాధురి, అరుణ, పూర్ణిమ, గీతారాణి, వంశీధర్, నాగిరెడ్డి, హనీఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

ఆమనగల్లు : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలచేది బతుకమ్మ పండుగ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరాళవు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం బతుకమ్మలను సురసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, వెంకటయ్య, జైపాల్, పర్వతాలు, లక్ష్మన్న, విష్ణు, రవి, అలివేలు, నాగమణి, సంతోష్‌కుమార్, బోధనేతర సిబ్బంది శేఖర్, కిరణ్, రాజు, వేణు, సుశీలమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, కళాశాల మేనేజ్‌మెంట్ ఇంద్రపేనారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

చేవెళ్లటౌన్: వేంకటేశ్వర స్వామి పుష్కరి వద్ద బతుకమ్మలతో విద్యార్థులు

ఆదర్శ మున్సిపాలిటీగా ఆదిబట్ల

ఆదిబట్ల, అక్టోబర్ 5: జిల్లాలో ఆదర్శ మున్సిపాలిటీగా ఆదిబట్లను తీర్చిదిద్దుతామని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.28 లక్షలతో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బొంగుళూరు 11వ వార్డులో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.3 లక్షలతో వాటర్ పైప్‌లైన్, కొంగరకలాన్ 8వ వార్డులో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మరిన్ని నిధులుతో అభివృద్ధి చేస్తానని అన్నారు. దశల వారీగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు అర్చన, మహేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

షాద్‌నగర్, అక్టోబర్5: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను క్రికెట్ ఆటలో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జేబీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించామని కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రీడాకారులతో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. క్రీడా పోటీలతో యువకుల మధ్య సమన్వయం పెరుగడంతో పాటు స్నేహ బంధాలు బలపడుతాయని చెప్పారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, జేబీసీఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నల్లాల మరమ్మతులపై శిక్షణ

ఆమనగల్లు, అక్టోబర్ 5: ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు సంబంధించిన గ్రామ తాగునీటి సహాయకులకు రాంనూతల రైతు వేదిక భవనంలో మూడవ రోజు పైప్‌లైన్, నల్లాల లీకేజీలపై శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు డీఈఈ రామకృష్ణ, ఏఈఈలు సందీప్‌కుమార్, వాగ్దేవి, శరత్, శ్రావ్య, ఏటీవో కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి సహాయకులకు శిక్షణ ఇస్తున్న సిబ్బంది

ఘనంగా ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ చైర్మన్ రాజు, ఇతర సభ్యులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 5: మున్సిపాలిటీ పరిధి గౌరెల్లిలోని స్వయంభూ స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా రాజు, వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ అధికారులు కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కమిటీ డైరెక్టర్లుగా దివ్యదాస్, రాజు, రాజేశ్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అర్చకుడు గోవర్ధనం నవీన్‌కుమార్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి ప్రణీత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డలు క్షేమం

ఆమనగల్లు, అక్టోబర్ 5: ప్రసవ వేదనతో బాధపడుతున్న ముగ్గురు మహిళలను అంబులెన్స్‌లో దవాఖానలకు తీసుకెళ్తుండగా ముగ్గురు మహిళలు అంబులెన్స్‌లోనే పండింటి శిశువులకు జన్మనిచ్చారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రేమలతను కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా అంబులెన్స్‌లోనే మార్గమధ్యలో ప్రసవించి పండింటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆమనగల్లు పురపాలక సంఘం విఠాయిపల్లి గ్రామానికి చెందిన దివ్యను అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో కందుకూర్ చేరుకోగానే అంబులెన్స్‌లో ప్రసవించి మగశిశువుకు జన్మనిచ్చింది. కడ్తాల్ మండలం గాన్గుమార్లతండాకు చెందిన అఖిల హైదరాబాద్‌లోని కోటి ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవించి మగశిశువుకు జన్మనిచ్చింది. ముగ్గురు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంబులెన్స్‌లో ప్రసవింపచేసిన ఈఎంటీ రమేష్, పైలెట్ చంద్రశేఖర్‌ను వైద్యులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

విఠాయిపల్లికి చెందిన దివ్యకు జన్మనిచ్చిన మగ శిశువుతో విఠాయిపల్లికి చెందిన ఆశవర్కర్

విద్యార్థికి ఆర్థిక సాయం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 5 : చేవెళ్ల గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న కందవాడ సాయన్న కూతురు హిందు నీట్ ప్రవేశపరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 6వేల ర్యాంక్ సాధించడంతో వరంగల్ జిల్లా కాళోజీ యూనివర్సిటీలో నర్సంపేట్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించింది. ఈనెల 4వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తిచేసుకొని కాళాశాలలో జాయిన్ అయ్యింది. విషయం తెలుసుకున్న చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మీరమణారెడ్డి, వారి కుమారుడు యువ నాయకుడు మల్గారి వైభవ్‌రెడ్డి శనివారం విద్యార్థిని హిందుకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో డాక్టర్ వ్యూహ, విద్యార్థిని తల్లిదండ్రులు సాయన్న, సుజాత పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మాడ్గుల, అక్టోబర్5: మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట శంకరయ్య బస్ కండక్టర్ (50) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న(1989-90) పదో తరగతి బ్యాచ్ మాడ్గుల జడ్పీహెచ్ఎస్ పాఠశాల బాల్యమిత్రులు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.26 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె వెంకటయ్య, నర్సింహ, రాములు, కృష్ణ, వేణుగోపాల్, యాదయ్య, జంగయ్య, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.